రాగి జావ స్థానే బెల్లం చిక్కీ ఇవ్వండి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ప్రస్తుత విద్యా సంవత్సరం ముగిసే వరకు పాఠశాల విద్యార్థులకు వారానికి మూడు రోజులు ఇస్తున్న రాగి జావ స్థానే బెల్లం చిక్కి ఇవ్వాలని మిడ్ డే మీల్, స్కూల్ శానిటేషన్ డైరెక్టర్ నిధి మీనా గురువారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల పరిధిలో డిఇఒలు తక్షణమే ఈ ఆదేశాలు అమలు చేయాలని సూచించారు. ప్రస్తుతం 11.15 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలవుతుండగా రాగిజావకు బదులుగా బెల్లం చిక్కీలు అన్ని రోజులు ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరం ముగిసేవరకు రాగిజావ బదులు విద్యార్థులకు చిక్కి ఇవ్వాలని, తిరిగి రాగిజావ పంపిణీ వచ్చే విద్యా సంవత్సరంలో ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. డిఇఒలు, ఎంఇఒలు ఈ ఆదేశాలు పాటించాలని పేర్కొన్నారు.


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప, సంఘాల నాయకులు

ఇపిఎఫ్ఒ నిధుల తరలింపు తగదు

- ఒకటిన జీతాలు, పెన్షన్లు చెల్లించాలి.
- ఇపిఎఫ్ఒ 95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9వేలు.. డిఎ బకాయిలు మంజూరు చేయాలి
- నూతన పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలి
- భిక్షాటనతో పెన్షనర్ల నిరసన

ప్రజాశక్తి - కాకినాడ

భారతదేశవ్యాప్తంగా ఉన్న 186 పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కోపరేటివ్ సంస్థల్లో పనిచేసి రిటైర్ అయిన ఇపిఎఫ్ పెన్షనర్లకు సంబంధించి పిఎఫ్ నిధులను షేర్ మార్కెట్‌కు తరలించడం తగదని, వెంటనే ఈ నిర్ణ యాన్ని కేంద్రం ఉపసంహరించు కోవాలని, ఇప్పటికే షేర్ మార్కెట్‌కు తర లించిన నిధులను వెనుకకు రాబట్టాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి సిహెచ్ సత్యనారాయణరాజు డిమాండ్ చేశారు. గురువారం నాగమల్లి తోట సెంటర్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇపిఎఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ న్యూఢిల్లీ పిలుపు మేరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఇపిఎఫ్ పెన్షనర్ల పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా పళ్లాలు చేతపట్టి నిరసన తెలియజేశారు. తొలుత అల్లూరి సీతారామరాజు విగ్రహానికి రాష్ట్ర కోశాధికారి సిహెచ్ సత్యనారాయణ రాజు పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడి నుండి కాకినాడ ఎంపి వంగా గీత క్యాంపు కార్యాలయం వరకు భిక్షాటన చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో వంగా గీతా విశ్వనాథ్ ఇపిఎఫ్ పెన్షనర్ల సమస్యలపై పార్లమెంట్లో బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించి సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఎపిఆర్‌పిఎ కాకినాడ జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. ఎం.పి. అందుబాటులో లేనందున కార్యాలయపు అధికారి ఎస్ సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంపీ గ్రామంలోకి వచ్చిన వెంటనే సమస్యలు ఆమె దృష్టికి తీసుకువెళ్లి ప్రస్తావించేదానికి వివరాలు సమర్పిస్తామని సతీష్ తెలియజేశారు.

ఎంపి గీత కార్యాలయ అధికారి సతీష్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

సమస్యల పరిష్కారానికి ఏమాత్రం కూడా సానుకూల స్పందన కనపడని పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా సంవత్సర కాలంపాటు ఇపిఎఫ్ పెన్షనర్లు నిరంతర పోరాటం చేపట్టడానికి ఎసిసిసి కమిటీ తీర్మానించింది. కావున ఈ పోరాట కార్యక్రమంలో రాష్ట్రంలో ఉన్న ఈపిఎఫ్ పెన్షనర్లు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్తిరాజు తెలియజేశారు. దేశంలో 77 లక్షల మంది ఈపిఎఫ్ పెన్షనర్లు ఉంటే వారిలో 35 లక్షల మంది కనీస పెన్షన్ వెయ్యి రూపాయల లోపు పొందుతున్నారు. పెరిగిన ధరలు, జీవన్మరణ సమస్యలు, అనారోగ్య సమస్యలతో పెన్షనర్లు ఏ విధంగా బ్రతకగలరని ప్రశ్నించారు. కాబట్టి కేంద్రం వెంటనే ఈపిఎఫ్ పెన్షనర్లు అందరికి కనీస పెన్షన్ తొమ్మిది వేలు డిఎతో చెల్లించాలని సత్తిరాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సహ అధ్యక్షులు కర్రి బాబూరావు, జోగ అప్పారావు, మోహన మురళీ కృష్ణ, వీరభద్రరావు, బర్ల బసు, డాక్టర్ శిరీష, అముజూరి అప్పారావు, మేడిశెట్టి వెంకటరమణ మలకా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని ధర్నా

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోటలో చర్చి గోడ కూలి మర ణించిన ఇద్దరు కూలీల కుటుంబాలకు న్యాయం చేయాలని పలు పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యాన గురు వారం ఆందోళన చేపట్టారు. చర్చి పున ర్నిర్మాణ పనుల్లో మృతి చెందిన పిట్టా అర్జున రావు, మచ్చ నాగేశ్వరరావు కుటుంబ బాలకు న్యాయం చేయాలని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన నాయ కుడు తుమ్మల రామస్వామి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కురకుల సింహాచలం, బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సిపిఎం నాయకుడు కరణం ప్రసాదరావు ఆందోళన చేపట్టారు. చర్చి పాస్టర్, బాధిత కుటుంబ సభ్యులతో చర్చలు జరిపారు. చర్చలు ఫలిం చకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు చేరి అక్కడ నిరసన తెలిపారు. రోజువారీ కూలి పని చేసు కుని కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉన్న కార్మి కులు చనిపోవడంతో వారి కుటుంబ బాలు రోడ్డున పడ్డాయన్నారు. ఎటువంటి అనుమ తులు లేకుండా చర్చిని నిర్మించి దంతోపాటు కనీసం ఇంజనీర్ పర్యవేక్షణ కూడా లేకపోవ డంతో ప్రమాదం వాటిల్లిందన్నారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని, ప్రమాదానికి కారణమైన చర్చి అధినేత పి.విజయ్‌కుమార్, పాస్టర్ శేఖర్, ఇంజనీర్ సుబ్రహ్మణ్యంపై ఎస్సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చర్చి నిర్వాహ కులు, ఇంజనీర్‌పై సిఐ కె.దుర్గాప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు.

ఉచిత విద్యకు 27 మంది విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

విద్యా హక్కు చట్టం ప్రకారం ఈ ఏడాది సామర్లకోట మండల పరిధిలో ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యాభ్యాసానికి మొదటి విడతగా 27 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి వై శివరామకృష్ణయ్య వెల్లడించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని సామర్లకోట ,పవర ,కొత్తూరు ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో ఒకటో తరగతిలో ఉచిత విద్యాభ్యాసానికి ఎంపిక చేసిన విద్యార్థులు జాబితాలను ఆయా ప్రైవేట్ స్కూళ్లతో పాటు తల్లిదండ్రు లకు పంపించినట్లు ఎంఇఒ చెప్పారు. ఆయా పాఠశాలలకు కేటాయించిన విద్యార్థులు ఈ నెల 25వ తేదీలోగా ప్రవేశం పొందాలని సూచించారు. ప్రవేశం పొందిన విద్యార్థులు ఒకటి నుండి పదవ తరగతి వరకు ఆయా పాఠశాలలో ఎటువంటి ఫీజులు చెల్లించడం అవసరం లేకుండా విద్యాభ్యాసం చేయవచ్చని ఎంఇఒ వివరించారు.

సామర్లకోట, కరప సిఐటియు కార్యాలయాల్లో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

మేడేను విజయవంతం చేయాలని సిఐటియు పిలుపు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను ప్రతి గ్రామంలో, ప్రతి యూనియన్ విజయవంతం చేయాలని సిఐటియు మండల ఉపా ధ్యక్షులు కరణం ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్‌లు పిలుపు నిచ్చారు. గురు వారం స్థానిక సిఐటియు కార్యాలయంలో, జి మేడపాడు గ్రామంలోనూ మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. సామర్లకోట, జిమేడపాడు అంగన్‌వాడీ యూని యన్ అధ్యక్షురాలు అమలావతి, దేవి కుమారిలు మాట్లాడారు. సభ్యులు అందరూ మేడే పతకాన్ని ప్రతి ఇంటి వద్ద ఆవిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ అర్బన్ కార్యదర్శి టి నాగమణి, బాలం లక్ష్మి, దేవి, పద్మ, రూరల్ నాయకురాలు ఎస్ కే ఫాతిమా, సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.**కరప** . సిఐటియు భవన నిర్మాణ కార్మికుల భవనంలో మండల సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, భవన నిర్మాణ కార్మికులు, ఆశ, మధ్యాహ్న భోజన పథకం ,స్కూల్ ఆయాలు తదితర రంగాలు కార్మికులు పాల్గొని మేడే వేడుకలు ఘనంగా నిర్వ హించాలని తీర్మానించారు. పలువురు కార్మికులు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఆశ, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించి కనీస వేతనం కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డును అమలు చేయాలని ప్రమాదాల బారిన పడుతున్న భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనాలు విడుదల చేయాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు సిహెచ్ రమణి అఆర్ వెంకటలక్ష్మి, పి.వరలక్ష్మి, కె.సత్య,డి. స్వామి, సత్యవతి, బి.రాంప్రసాద్ పాల్గొన్నారు.

కరకుదురులో రైతులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

'బొండాలు' కొనుగోలుకు చర్యలు చేపట్టాలి

- సిపిఎం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో అత్యధిక రైతులు పండించిన బొండాలు ధాన్యం కొనుగోలుకు ఆర్ బి కే కేంద్రాలు తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసేలా నిబంధనలు మార్పు చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం. రాజశేఖర్ డిమాండ్ చేశారు. జిల్లా పరిషద్ సమావేశంలో ప్రజా ప్రతి నిధులు ఆందోళన వ్యక్తం చేసినా కొనుగోలు సంబంధించి ఆర్‌బికెలకు నిర్ధిష్ట సూచనలు చేరలేదన్నారు. గురువారం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో రైతులను వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. రైతులు ధాన్యం కోతలు, మసూళ్ల చేస్తున్నారని ప్రయివేట్ వ్యాపారులు ఎంత ధర చెపితే అంత ధరకు రైతు తెగనమ్ముకోవలసి వస్తోం దని కౌలు రైతులు పేపకాయల నాగేశ్వరావు, తోటకూర సత్య ఆవేదన వ్యక్తం చేశారని రాజశేఖర్ తెలిపారు. తక్షణమే రైతు భరోసా కేంద్రాల సిబ్బంది క్షేత్ర స్థాయిలో పాటిశీలించి బొండాలు రకం ఎంత పండించారో లెక్కలు తెల్చాలని సిపిఎం డిమాండ్ చేసింది. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏ. సుబ్రహ్మణ్యం, పి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

దళిత యువకుల మృతిపై విచారణ జరిపించాలి

ప్రజాశక్తి - కాజులూరు

గొల్లపాలెం సంఘటనలో అనుమా నస్పదంగా చనిపోయిన తాతపూడి మహేష్ కుటుంబాన్ని మాదిగ రాజకీయ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు ఆకుమర్తి చిన్న మాదిగ పరామర్శించి అనంతరం హత్య సంఘటన జరిగిన ప్రాంతాలను పరిశీలిం చారు. కాకినాడ డిఎస్‌పి మురళీకష్ణ రెడ్డిని కలిసి మాట్లాడారు. అనంతరం ఆకుమర్తి చిన్న మాదిగ మాట్లాడుతూ ఈ కేసులో ఎటువంటి రాజకీయాలు ప్రమేయం లేకుండా పూర్తిస్థాయి విచారణ జరపాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయా లని లేని పక్షంలో భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని ఆకుమర్తి చిన్న మాదిగ హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు తాతపూడి ప్రసన్న విజయ్‌కుమార్, మల్లవరపు బుజ్జిబాబు, పలివెల భాస్కరరావు, సవరపు చిట్టిబాబు, తాతపూడి నానాజీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - కాజులూరు

సబ్‌స్టేషన్‌ల పరిధిలో మరమ్మతులు చేపడుతున్నట్లు కాకినాడ ఎఇ జి ప్రసాద్ గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆర్యవట1o సబ్ స్టేషన్‌లో గొర్రిపూడి ఫీడర్ పరిధిలోని బంధనపూడి మతుకుమిల్లి, టి.మామిడాడ తర్లంపూడి చేదువాడ శలపాక సెంటర్ గొర్రిపూడి గ్రామాలకు, తాళ్ళరేవు మండలం ఇంజరం సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలైన .కోలంక నామవానిపాలేం చలి వేంద్రపాడు, పొలమురుపాడు గ్రామాలకు సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

కేంద్ర వ్యతిరేక విధానాలపై కరపపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కేంద్ర వ్యతిరేక విధానాలపై సిపిఎం ప్రచారం

ప్రజాశక్తి - పిఠాపురం

సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం స్థానిక నండూరి ప్రసాదరావు భవనం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై కరపత్రాల పంపిణీ చేసి పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ నాయకులు డిఎస్ బాబ్జి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తూ కార్పొరేటు సంస్థలకు రాయితీలు ఇచ్చుకుంటూ సామాన్య ప్రజలపై అధిక బారాలు మోపుతొందన్నారు.ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇవ్వకుండా విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తూ ఇటువంటి నిర్ణయాలు తీసుకొస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.చిన్న,విశ్వనాథం, నాగేశ్వరరావు, వీరబాబు, కె.మణి, అర్జునరావు, సూర్యనారాయణ, శ్రీను,మోహనా చార్యులు, సూర్య చక్రం, అప్పారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పిల్లలకు ఎనీమియా పరీక్షలు చేయించాలి

ప్రజాశక్తి కాకినాడ

ఎనీమియా, బరువు తక్కువ ఉన్న పిల్లలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తీసుకునే విధంగా తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని, రానున్న వారం రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలకు ఎనీమియా పరీక్షలు చేయించాలని జిల్లా కలెక్టర్ కృతికా శు క్లా అధికారులు ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పురోగతిపై కలెక్టర్ కృతికా శుక్లా వైద్య ఆరోగ్యం, విద్య, ప్రణాళిక, శిశు సంక్షేమం మహిళా అభివృద్ధి, డిఆర్‌డిఎ సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, గిరిజన సంక్షేమ, ఇంటర్మీడియట్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో చిన్నారులు, కిషోర బాలికలు, గర్భిణులు, బాలింతలలో రక్తహీనత లోపాన్ని అధిగమించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. ప్రధానంగా చిన్నారుల్లో ఎనీమియా, బరువు తక్కువ ఉన్న పిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తినే విధంగా తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రానున్న వారం రోజుల్లో రెండవ దశ కింద ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న చిన్నారులకు ఎనీమియా పరీక్షలు నిర్వహించాలన్నారు. గర్భిణులకు సక్రమంగా అన్ని పిహెచ్‌సిల్లో సక్రమంగా పరీక్షలు చేయించాలన్నారు. ప్రాముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల వారీగా 0-5 వయసు కలిగిన చిన్నారు లకు ఆధార్ నమోదు చేయించాలని, ఇందుకు ప్రత్యేక ఆధార్ నమోదు క్యాంపులు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ రమేష్, సిపిఒ పి.త్రినాథ్, సోషల్ వెల్ఫేర్ జెడి జెరంగలక్ష్మి దేవి, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, డిఐఒ డాక్టర్ ఐ. ప్రభాకర్, డివైఇఒ ఆర్‌జె డానియల్ రాజ్, నైపుణ్య శిక్షణాధికారి హాజరయ్యారు.

లక్ష్యానికి అనుగుణంగా సమగ్ర భూ సర్వే

రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో సమగ్ర భూ సర్వే ప్రక్రియ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి..రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కతికా శుక్లా, జెసి ఎస్.ఇలాక్కియా వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకానికి సంబంధించి సమగ్ర భూ సర్వే, జాతీయ రహదారులు, పర్యాటక ప్రాజెక్టులు, గహ నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ, స్పందన అర్జీల పరిష్కారం, వ్యవసాయం అనుబంధ రంగాలు, నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం కింద చేపట్టిన లేఅవుట్, గృహ నిర్మాణంలో పురోగతి, ఎస్.హెచ్.జీ రుణాలుబీ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించి ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ సంకల్పం, స్వామిత్వ ఇతర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి, కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్టోన్ ప్లాంటేషన్ పనులలో పురోగతి కనబరచాలని, వాతావరణం అనుకూలంగా ఉన్నందున గృహ నిర్మాణ పనులు చేపట్టడంతో పాటు స్టేజ్ కన్వర్షేషన్ జరిగేలా చూడాలని జగనన్న కాలనీలలో అవసర మైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేయాలన్నారు. సామూహిక గృహప్రవేశ ప్రారంభోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ శాశ్వత భవనాలు, గోదాములు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టరు తెలిపారు. వ్యవసాయ శాఖకు సంబంధించి కస్టమ్ హైరింగ్ సెంటర్ల గ్రౌండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ కతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి, జడ్‌పి సిఇఒ ఎన్.వి.వి. సత్యనారాయణ, సిపిఒ పి.త్రినాథ్, వ్యవసాయశాఖ జెడి ఎన్.విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ ఎస్. సూర్యప్రకాశరావు, డ్వామా పీడీ ఎ.వెంకట లక్ష్మి, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డిపిఒ ఆర్. విక్టర్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా సూపరింటెండెంట్ ఇంజనీర్లు, కాకినాడ, పెద్దాపురం డిఎల్‌డిఒలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

పిల్లంక లో కుళాయి ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ సతీష్ కుమార్, ఎంపి బోస్

ప్రధాన రంగాలపై ప్రభుత్వం దృష్టి

గడప గడపకూ...లో రాజ్యసభ సభ్యులు సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి- తాళ్లరేవు

ప్రధాన రంగాలైన వ్యవసాయం, ఆరోగ్యం, సంక్షేమం, విద్య పై ప్రభుత్వం దృష్టి సారించిందని కేవలం వ్యవసాయ రంగానికే రూ.లక్ష 30 వేల కోట్లు ఖర్చు చేసిందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తెలిపారు . తాళ్ళరేవు మండలం పిల్లంక లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సొంత భూమి ఉన్న రైతులు 15 శాతం మంది సాగు చేస్తుంటే, 75 శాతం కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఐదు లక్షల మెట్రిక్ టన్నులు బొండాలు ధాన్యం కొనుగోలు కు అనుమతి వస్తే మూడు లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసే అవకాశం ఆంధ్ర ఆంధ్రప్రదేశ్ దక్కిందన్నారు. నాలుగేళ్ల కాలంలో 98.05 శాతం హామీలు అమలు జరిపామని తెలిపారు.

రూ. 100 కోట్లు తాగునీటికి ఖర్చు: ఎమ్మెల్యే పొన్నాడ

నియోజకవర్గ వ్యాప్తంగా రూ.100 కోట్లు తాగునీటికి ఖర్చు చేస్తున్నట్లు ఎంఎల్ఏ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ తెలిపారు. పిల్లంకలో చింతలపూడి శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన వాటర్ ట్యాంక్ ప్రారంభ కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడారు. నియోజక వర్గంలోని 4 మండలాల్లో 80 ట్యాంకులు నిర్మించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లంకలో రూ.41 లక్షల ఒఎన్ జిసి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ట్యాంకును ఎంఎల్ఏ ప్రారంభించారు. కార్యక్ర మంలో చింతలపాటి శ్రీనివాసరాజు, ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, కుడుపూడి శివన్నారాయణ, దున్న జనార్ధన్‌రావు, టిల్లపూడి నాగేశ్వరరావు, సతీష్ రాజు, దూళిపూడిబాబీ, కొపనాతి నాగరాజు, ఎంపిడిఒ ఎం.అనుపమ, స్థానిక ఎంపిటిసి భీమాబాయి, కూరాటి శ్రీకృష్ణ, ఇంజరం సర్పంచ్ శివరాం ప్రసాద్, పెంకె అర్జున్, కోరుకొండ చంటి, ఆర్డబ్ల్యూఎస్. ఎఇ. మారుతీ రావు పాల్గొన్నారు.

పెద్దాపురంలో కేక్ కట్ చేస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

ఘనంగా చంద్రబాబు పుట్టిన రోజు

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ సిఎం చంద్ర బాబు పుట్టిన రోజు వేడుకలను జిల్లాలో పలు కేంద్రాల్లో టిడిపి శ్రేణులు కేక్‌లు కట్ చేసి, ఆస్పత్రుల్లో పాలు, పండ్లు పంపిణీ చేసి, పాఠశా లల్లో విద్యార్థులకు భోజనాలు, సిలబస్ మెటీరియల్ అందజేసి ఘనంగా నిర్వహించారు. **పెద్దాపురం** సత్తెమ్మ కాలనీలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అనంతరం ఏరియా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. దివిలిలో టిడిపి మండల అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి)ఆధ్వర్యంలో, చంద్రమాంపల్లిలో రేలంగి బుజ్జి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వ హించారు. **కాకినాడ కార్పొరేషన్ :** కాకినాడలో మాజీ ఎంఎల్ఎ వనబడి కొండబాబు ఆధ్వర్యంలో జిల్లా టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసిన అనంతరం, బలుసు మహర్షి సాంబమూర్తి పాఠశాలలో విద్యార్థులకు ఉచిత భోజన వసతి, కాకినాడ ప్రభుత్వాసుపత్రి వద్ద పేదలకు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేశారు. **గండేపల్లిలో** గ్రామ టిడిపి అధ్యక్షులు వెలమాటి కాశి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వృద్ధులకు, వికలాంగులకు బియ్యం, కాయగూరలు పంపిణీ చేశారు. కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, క్లస్టర్ ఇన్‌చార్జ్ బొల్లంరెడ్డి రామకష్ణ, యలమాటి కాశి, జనతా గ్యారేజ్ యూత్ ఇప్పర్ల సురేష్, వెంపాటి సతీష్, పసుమర్తి సుబ్రమణ్యం, దారా కాటయ్య, గుణారి రాముడు, పిల్లి వెంకటరమణ, వెంపాటి నాని పాల్గొన్నారు. **పిఠాపురం** కోటగుమ్మం సెంటర్‌లో మాజీ ఎంఎల్ఏ రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వర్మాస్ కావ్య ఫౌండేషన్‌లో ఉచిత ఎంసెట్ కోచింగు తరగతులను ప్రారంభించి విద్యార్థులకు మెటిరియల్‌ను అందజేశారు. 600 మందికి అన్నదానం నిర్వహించారు. **తాళ్ళరేవు** మండల టిడిపిఆధ్వర్యంలో సంతపేట సెంటర్‌లో కేక్ కట్ చేసి ఆసుపత్రిలో పండ్లు మజ్జిగ ప్యాకెట్లు అంద జేశారు. తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ ధూళిపూడి వెంకట రమణ, తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, టేకుమూడి లక్ష్మణరావు, వుంగరాల వెంకటేశ్వం ారావు, కట్టా త్రిమూర్తులు, రోళ్ళ చక్రవర్తి, వెంటపల్లి ఉమామహేశ్వరి, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** హుస్సేన్‌పురంలో గ్రామ టిడిపి అధ్యక్షులు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. పుప్పాల రాంబాబు, టిడిపి పార్లమెంటరీ పార్టీ శెట్టిబలిజ సాధికార సభ్యులు పలివెల చంద్రశేఖర్, కోట అప్పారావు పాల్గొన్నారు. **శంఖవరం..(అన్నవరం)** మండలం కత్తిపూడిలో టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న ఈశ్వరుడు(శివ) ఆధ్వర్యంలో సీతంపేటలో గల రిఫరల్ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. కీర్తి సుభాష్, పోలం చిన్నా, గొలగాని రాజ్ కుమార్, కంచి బోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు. **రౌతులపూడి** మండల పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ. మాజీ ఎంపిపి భాస్కర్‌బాబు. బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పైల సాంబ శివరావులు కేక్‌కట్ చేసి అభిమానులకు అందజేశారు.

గండేపల్లిలో బియ్యం, కాయ కూరలు అందజేస్తున్న జ్యోతుల నెహ్రూ

పిఠాపురంలో ఎంసెట్ మెటీరియల్ అందజేస్తున్న మాజీ ఎంఎల్ఎ వర్మ

రాము చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రాము సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - పిఠాపురం

భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం అడబాల రాము చేసిన సేవలు అని పలువురు అన్నారు. గురువారం స్థానిక బొజ్జా వారి తోటలో రాము నివాసం వద్ద సంతాప సభ నిర్వహించి పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్య క్షులు, ఉపాధ్యక్షులు కరణం విశ్వనాథం, డేగల సత్యనారాయణ మాట్లాడుతూ పిఠాపురం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షునిగా అడబాల రాము దీర్ఘకాలం సంఘం నిర్మాణానికి,బలోపేతానికి విశేషా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మోరుకుర్తి సూరిబాబు,మోరుకుర్తి సత్తిబాబు, పప్పుల వీర బాబు, అడబాల ఈశ్వరరావు, అడబాల పెద్దకాపు, దాంట్ల గోపాలకృష్ణ, దొడ్ల నాగు, ఆగంటి రాంబాబు, సిపిఎం పార్టీ నాయకులు కోనేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

పాతఇంజరం గ్రామ పంచాయతీ పరిధిలోని యానాం-ఎదుర్లంక వారధి సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ వద్ద ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 370మద్యం సీసాలను ఐ.పోలవరం ఎస్ఐ సి హెచ్.రాజేష్ గురువారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా యానాం నుంచి ఆటోలో వీటిని తరలిస్తున్న మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఆటోను స్వాధీనం చేసుకొని నిందితుడను అదుపులోకి తీసుకున్నామని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ తెలిపారు.

నకిలీ వైద్యుల వ్యవహారంపై కేసులు నమోదు

ప్రజాశక్తి-మండపేట

ద్వారపూడి పంచాయతీ వద్ద ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసిన నకిలీ వైద్యుల వ్యహారంపై రూరల్ పోలీసులు గురువారం కేసులు నమోదు చేశారు. రూరల్ ఎస్ఐ శివకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వైద్యశిబిరంలో మందులు అధిక ధరలకు అమ్మడం, మందుల శాస్త్రీయతపై అనుమానాలు రావడం, వైద్యపరీక్షలు చేసేవారిలో వైద్యదవీకరణ పత్రాలవంటివి లేకపోవడంపై వైద్యపరీక్షలుచేసినవారిపై 420, 490 కేసులు నమోదు చేశామన్నారు. ఈ మందులు దేనికి పనిచేస్తాయనే విషయమై డ్రగ్ ఇనస్పెక్టరుకు, ఆయుష్ అధికారులకు తెలిపామన్నారు. వాటి శాంపిల్స్ సేకరించి పరీక్షలు జరపి నివేదిక అందించాల్సి ఉందని, దర్యాప్తు చేపడుతున్నామని ఎస్ఐ తెలిపారు.

బైక్‌ల దొంగ అరెస్ట్ .. వాహనాల సీజ్

ప్రజాశక్తి - ఉంబ్రాజవరం

మోటార్ సైకిళ్లను చోరీ చేసి దొంగను అరెస్ట్ చేసి, చోరీ చేసిన వాహనాలను పోలీసులు సీజ్ చేశ్శారు. వివరాలు ఇవి.. ఉండ్రాజవరం ఎస్ఐ కె.రామారావు సిబ్బంది తో కలిసి వెలివెన్ను, తాడిపర్రు గ్రామాలతో పాటు పెరవలి మండలం లోని తీపర్రు గ్రామ పరిధిలో దొంగతనానికి గురైన 4 మోటారు వాహనాల కోసం, నిందితుల కోసం గురువారం వేలివెన్ను సెంటర్‌లో వెతుకుతున్నారు. వేలివెన్ను గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద 4 మోటారు సైకిల్స్ సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వాటి విలువ సుమారు రూ.3లక్షల వరకు ఉంటుందన్నారు. దొంగను పట్టుకోవడానికి సహకరించిన రెండు టీంలను, సమాచారము తెలుసుకున్న సిబ్బందిని ఎస్ఐ అభినంధించారు.

ఇద్దరిని రక్షించి.. తాను మరణించి..

ప్రాణాలు ఫణంగా పెట్టిన పాస్టర్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గోదావరి నదిలో తల్లి,కుమారుడును రక్షించిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బొబ్బర్లంక శివారు పిచ్చుక లంకలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. రాజమహేంద్రవరం కొంతమూరుకు చెందిన నొక్కి బాబ్ రేజి విక్టర్స్ బొమ్మూరు చర్చిలో పాస్టర్ గా పనిచేస్తున్నాడు బుధవారం సాయంత్రం తన భార్య రోషి, రెండు సంవత్సరాల కుమారుడు జాషువాతో కలసి పిచ్చుక లంక వద్ద గోదావరి ఇసుక తీ న్నెల్లో గడిపేందుకు వచ్చారు ఈ నేపథ్యంలో వీరందరూ బాలు ఆట ఆడుతుండగా బాలు నది లోకి వెళ్లి పోయింది. జాషువా బాలు తేవడానికి వెళ్లి నీటి ప్రవాహం ఎక్కువ ఉండడంతో మునిగిపోయాడు. దీంతో తల్లి రోషిని కుమారుడిని రక్షించడానికి వెళ్లి నీటిలో మునిగిపోయింది. దీంతో విక్టర్స్ మునిగిపోయిన ఇద్దరిని రక్షించి తను నీటి ఒరవడికి గల్లంతయ్యాడు. స్థానికులు వెంటనే అతనిని రక్షించి అప్పటికే అపస్మార స్థితికి చేరుకున్న అతనిని 108 సాయంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధవకరించారు దీనిపై విక్టర్స్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్.సుధాకర్ గురువారంతెలిపారు.

భూసారం పెంపుతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-రామచంద్రపురం

భూసారం పెంపుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ప్రకృతి వ్యసాయాధికారి బి.శివాజీ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కె.గంగవరం మండలం దంగేరు గ్రామంలో రైతుల పొలాల్లో భూసారం పెంచుకోవడానికి పంట కోతకు ముందుగా చేలల్లో వేసుకోవడానికి 30రకాల విత్తనాలు సిద్ధం చేశామని అన్నారు. వీటిలో చిరుధాన్యాలు, పచ్చిరొట్ట విత్తనాలు, పప్పుదినుసులు, ఆకుకూరలు, తీగజాతి, సుగంధద్రవ్యాలు ఉన్నాయన్నారు. వీటిని కిట్లు తయారు చేసి సిద్ధం చేశామన్నారు. ఇవి పొలాల్లో వేసుకోవడం వలన భూసారం పెరుగుతుందన్నారు. వీటి పెంపకం వల్ల భూమిలో పోషకవిలువలు పెరుగుతాయని కలుపు రాకుండా చేస్తుందన్నారు. అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు.దీనితో పాటు పశువులకు మేతగాఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎస్.దుర్గారావు, ఎస్.భీరస్వామి, ఐసి ఆర్ పి లు, రైతులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-కొత్తపేట

మండల పరిధిలోని మోడే కుర్రు గ్రామంలో ఎంపీ గ్రాంట్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ఎంపీ చింతా అనురాధ, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఒఎన్‌జిసి నిధులతో రోడ్డు విస్తరణ కార్యక్రమం, మోడేకుర్రు గ్రామానికి వైఎస్ఆర్ ఆసరా 159 గ్రూపులకు రూ. 2,17,16,000 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి, ఎంపిపి మార్గాన గంగాధర్ రావు, జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో విశాఖ నుంచే సిఎం పాలన

ప్రజాశక్తి - కోటనందూరు

: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రానున్న రోజుల్లో విశాఖపట్నంలో నుండి పరిపాలన సాగిస్తారని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని లో గురువారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలనా రాజధానిగా విశాఖపట్నం నీ ఆధునికంగా తీర్చిదిద్ది దేశంలోనే ఐదవ స్మార్ట్ సిటీగా తయారు చేస్తామని అన్నారు. జగన్ విశాఖపట్నం షిఫ్ట్ అవడంతో ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ నాయకుల్లో గుబులు మొదలైందని కింజరపు రామ్మోహన్‌రావు మతి కోల్పోయి జగన్‌పై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని మంత్రి రాజా హెచ్చరించారు. నందమూరి కుటుంబాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబునాయుడే అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తల్లి అన్నపూర్ణ చనిపోతే తల్లి అంత్యక్రియలకు వెళితే ప్రజల్లో సానుభూతి వస్తుందా వెళ్లకపోతే వస్తుందా తల్లి అంత్య క్రియలు కూడా వెళ్ళకుండా ప్రజల కోసం పరిపాలన అంది స్తారని నమ్మించే ఉద్దేశంతో అతను అనుచరులతో గెస్ట్ హౌస్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేసిన దుర్మార్గుడని అన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో ఎలాగైనా ప్రజలను మభ్యపెట్టి గెలవాలని లేనిపోని హామీలను చెప్తూ ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతునారని, చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు తిప్పి కొడతారని అన్నారు. 2000 నోట్లు రిజర్వ్ బ్యాంకు గత మూడేళ్ల నుండి ముద్రించడం మానేసిందని, గతంలో ముద్రించిన 2000 నోట్లన్నీ రానున్న ఎన్నికల్లో పంచడానికి తన పార్టీ కార్యాలయంలో దాచుకున్నారని మంత్రి రాజా ఆరోపించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాజా

నాక్ టీమ్ పర్యటనపై విసి సమీక్ష

న్యూస్ మ్యాగజైన్ స్వగత్,కాకినాడ బయోడైవర్సిటీ రిపోర్టును ఆవిష్కరిస్తున్న విసి ప్రసాద్ రాజు, ప్రొఫెసర్లు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్ టియుకె ప్రాంగణంలో గురువారం విసి కాన్ఫరెన్స్ హాలులో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) టీమ్ పర్యటనపై ఉపకులపతి జివిఆర్.ప్రసాదరాజు యూనివర్శిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మే 9, 10, 11 తేదీలలో న్యాక్ టీమ్ యూనివర్శిటీని సందర్శించనున్న నేపథ్యంలో విభాగాల వారీ చేపట్టాల్సిన పనులను త్వరిత గతిన పూర్తిచేయాలన్నారు. జెఎన్‌టియుకె మొదటిగా 2017 నుండి 2022 వరకు న్యాక్ గుర్తింపు పొందిందని, రెండవ సారి యూనివర్శిటీ న్యాక్ గుర్తింపు పొందేందుకు గాను మే నెల 9, 10, 11 తేదీలలో న్యాక్ టీమ్ పర్యటిస్తోందన్నారు. ముఖ్యంగా యూనివర్శిటీ అవలంభిస్తున్న బోధన అభ్యసన పద్ధతులు, పాఠ్య ప్రణాళికలు, అధ్యాపకులు, పరిశోధన, మౌలిక సదుపాయాలు, అభ్యసన వనరులు తదితర అంశాలకు చెందిన వివరాలను అందు బాటులో ఉంచాలన్నారు. న్యాక్ టీమ్ సందర్శనకు సంబంధించి ఏర్పా టుచేసిన కమిటీల పనుల పురోగతిని ఉపకులపతి అడిగి తెలుసుకున్నారు.

న్యూస్ మ్యాగజైన్ స్వగత్, కాకినాడ బయోడైవర్సిటీ రిపోర్టు ఆవిష్కరణ

జెఎన్టియుకె ప్రాంగణంలో గురువారం విసి కాన్ఫరెన్స్ హాలులో డైరెక్టర్, అకడమిక్స్ అండ్ ప్లానింగ్ (డిఎపి) ఆధ్వర్యంలో రూపొందించిన యూనివర్శిటీ న్యూస్ మ్యాగజైన్ స్వగత్, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో రూపొందించిన కాకినాడ బయోడైవర్శిటీ రిపోర్టును ఉపకులపతి జివిఆర్.ప్రసాద రాజు ఆవిష్కరించారు. అనంతరం ప్రసాదరాజు మాట్లాడుతూ యూనివర్శిటీ, అనుబంధ కళాశాలలకు సంబంధించిన వివరాలు, కోర్సులు, వర్క్షాప్స్, సెమినార్లపై ప్రతీ 6 నెలలకు మ్యాగజైన్ రూపొందిస్తున్నామన్నారు. అదేవిధం:దా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో రూపొందించిన కాకినాడ బయోడైవర్శిటీ రిపోర్టులో కాకినాడ నగర విస్తీర్ణం, పక్షులు, సర్ప జాతులు, జంతు జాతులు, వక్ష జాతులు, చెట్లు, పక్షులు, నగర జనాభా, గహేలుతదితర అంశాలను పొందురచినట్టు విసి తెలిపారు.

ఎంబిఎ విద్యార్థుల ఎక్స్‌ప్లోర్-2బి23

జెఎన్ టియుకె ప్రాంగణంలో స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ (ఎస్ఎంఎస్) విభాగం ఆధ్వర్యంలో ఎక్స్‌ప్లోర్-2బి23 మేనేజ్మెంట్ ఫెస్ట్‌ను గురువారం నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి జివిఆర్.ప్రసాదరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంబిఎ విద్యార్థులకు ప్రాజెక్టు, పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, టెక్నికల్ క్విజ్‌లు నిర్వహించారు. కార్యక్రమంలో ఒఎన్‌జిసి కాకినాడ అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రతీష్ కుమార్, రెక్టార్ కెవి. రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఒఎస్ డి.కోటేశ్వరరావు, యుసిఇకె ప్రిన్సిపాల్ ఎంహెచ్ఎం. కృష్ణప్రసాద్ డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన మహిళలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక సత్తెమ్మ కాలనీలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజ్ ఆధ్వర్యంలో అనేకమంది మహిళలు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతికి రాజు,కోరి పూరి రాజు,ఎలిశెట్టి నాని,నూనె రామారావు,బొడ్డు ఉదయ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా శివకుమార్ యాదవ్

ప్రజాశక్తి - రౌతులపూడి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా గొంప శివకుమార్ యాదవ్ నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గా నరేష్ నుంచి గురువారం నియమాక పత్రం అందజేసినట్లు గొంప శివకుమార్ యాదవ్ తెలిపారు బలహీన వర్గాల ప్రజలకు శివకుమార్ చేస్తున్న సేవలను గుర్తించి పదవి ఇచ్చినట్లు నియమాక పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు.

భారీ అన్నదానం

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని బలరామపురం గ్రామంలో తలుపులమ్మ తల్లి గుడి వద్ద గురువారం 200 మందికిఅన్నదానం నిర్వహించారు. గ్రామస్తులు అందరూ అన్నదానం స్వీకరించినట్లు నిర్వహకులు తెలిపారు.

టౌన్ ప్లానింగ్ కార్యకలాపాలపై కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ ప్రణాళికా విభాగం కార్యకలాపాలపై కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల గురువారం సమీక్షించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, ఏసీపీ నాగశాస్త్రులు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు హాజరయ్యారు. టౌన్ ప్లానింగ్ ద్వారా జరుగుతున్న భవన నిర్మాణ అనుమతులు, అనధికార కట్టడాల తొలగింపు, ప్రకటన బోర్డులు,వాటి ద్వారా వచ్చే ఆదాయం, మెయిన్ రోడ్ లో జగన్నాథపురం వరకు నిలిచిన రహదారి విస్తరణ పనులు, వంటి అంశాలపై కమిషనర్ సమీక్షించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షా పథకంలో భాగంగా జరుగుతున్న అర్బన్ రీ సర్వే కార్యక్రమాన్ని పటిష్టవంతంగా, పారదర్శకంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా ఐదవ సర్వే డివిజన్ ను పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకుని రీ సర్వే చేపట్టాలని సూచించారు. అలాగే ఇతర కార్యకలాపాలను కూడా కమిషనర్ సమీక్షించారు.

యూజర్ చార్జీలు చెల్లించండి

మెరుగైన పారిశుధ్య సేవల కోసం వసూలు చేస్తున్న యూజర్ చార్జీలను ప్రతి నెలా విధిగా చెల్లించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెత్త సేకరణ కోసం కాకినాడ కార్పొరేషన్ పరిధిలో 106 హూపర్ టిప్పర్ వాహనాలు, ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ఆయా వాహనాల నిర్వహణకు ప్రతి నెల సుమారు రూ.70 లక్షలు ఖర్చవుతుందన్నారు. ఈ మొత్తం వ్యయాన్ని యూజర్ చార్జీల ద్వారా మాత్రమే భరించాల్సి ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజలు సకాలంలో యూజర్ చార్జీలు చెల్లించకపోతే సేవలకు అంతరాయం కలగడంతో పాటు, ఆ ఖర్చును నగరపాలక సంస్థ సాధారణ నిధుల ద్వారా భరించాల్సి ఉంటుందన్నారు. ఇది నగర అభివృద్ధిపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా యూజర్ చార్జీలను చెల్లించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. యూజర్ చార్జీలను వసూలు చేసేందుకు వచ్చే ఆయా సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లకు ప్రజలంతా సహకరించాలని కమిషనర్ కోరారు.

పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోనని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ రావిరాల స్పష్టం చేశారు. తీరు మారకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం ఆయన పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత జగన్నాథపురం 6వ సర్కిల్ పరిధిలోని ముత్తానగర్, మహాలక్ష్మినగర్, చిన్నమార్కెట్ ప్రాంతాల్లో పర్యటించారు. కాలినడకన వెళ్తూ రోడ్లు పక్కన, డ్రైనేజీలలోను చెత్త నిలిచి ఉండడాన్ని గుర్తించారు. 6వ సర్కిల్‌లోని మస్తరు కేంద్రానికి వెళ్ళి హాజరును తనిఖీ చేశారు . సకాలంలో విధులకు హాజరవుతున్నారో లేదో ఆరా పరిశీలించారు. కొంత మంది ఆలస్యంగా రావడాన్ని గుర్తించారు. పర్యటన సందర్భంలో పలుచోట్ల లోపాలను కూడా గుర్తించారు. దీనిపై ఆయన పారిశుధ్య విభాగానికి కాస్తంత కటువుగానే హెచ్చరిక జారీ చేశారు. తీరుమార్చుకుని మెరుగైన పనితీరు చూపించాలని స్పష్టం చేశారు. అలా కాని పక్షంలో ఇకపై ఏ మాత్రం ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలకు వెనుకాడబోనని తేల్చి చెప్పారు.

ఔట్‌లెట్ పరిశీలన:

పారిశుద్ధ్య తనిఖీల్లో భాగంగా మహాలక్ష్మినగర్‌లోని మేజర్ డ్రైన్ ఔట్ లెట్‌ను కమిషనర్ తనిఖీ చేశారు. నీటి పారుదల, ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుమ్ములపేట రైల్వేట్రాక్ మేజర్ డ్రైన్ అవుట్‌లెట్‌ను కూడా కమిషనర్ పరిశీలించారు. వర్షాకాలంలో ఎదురయ్యే ముంపు సమస్యను అధిగమించేందుకు తీసుకోవలసిన చర్యలపై అక్కడే ఉన్న ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. అనంతరం పరిశీలించిన అంశాలపై కార్పొరేషన్ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ ఫధ్వీచరణ్, డిఈ మాధవి, శానిటరీ సూపర్‌వైజర్లు జిలానీ, రాంబాబు, ఏఈ వై.నాగేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

చెత్తను రోడ్లపైన డ్రైనేజీలలోను వేస్తే చర్యలు తప్పవని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగ నరసింహారావు పేర్కొన్నారు. గురువారం ఆయన 7వ సర్కిల్ పరిధిలోని 24వ డివిజన్ ముగ్గుపేటలో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఇందిరానగర్ ప్రాంతంలో ప్రజల వద్దకు వెళ్ళి పారిశుద్ధ్య సేవలను ఆరా తీవారు. చెత్త సేకరణకు సిబ్బంది సకాలంలో వస్తున్నారా? లేదా? హూపర్ టిప్పర్ వాహనాలు రోజూ వస్తున్నాయా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీరోజు పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరణ కోసం ప్రతీ ఇంటికి వస్తారని, వారికి మాత్రమే చెత్త అందజేయాలని స్పష్టం చేశారు. తడి పొడి చెత్తను విడివిడిగా విభజించి ఇవ్వాలని ఏ డి సి సూచించారు. సిబ్బంది ఇళ్లకు రాకపోతే తమ దష్టికి తీసుకురావచ్చునన్నారు. ప్రజలు కూడా సహకరించినప్పుడే మెరుగైన సేవలు అందించగలమని స్పష్టం చేశారు.ఆయన వెంట శానిటరీ ఇన్స్‌పెక్టర్ అడపా సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కులగణన నిర్ణయంపై బిసి సంఘాల హర్షం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మంత్రి వేణుతో బిసి సంఘాల నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయాలని నిర్ణయంపై పలు బి.సి .సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం కామాక్షి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కామేశ్వరరావు, ఎపి మత్స్యకార సంఘం అధ్యక్షులు కర్రిచిట్టిబాబు, కాజులూరు మండల పద్మశాలీల సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి వేణును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ నాయకులు, బిసి సంఘ నాయకులు వాసంసెట్టి శ్యామ్, వివిధ సంఘాల ప్రతినిధులు, రామచంద్రపురం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ నాయకులు, మత్స్యకార సంఘ ప్రతినిధులు, పద్మశాలీల సంక్షేమ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ చేతుల మీదుగా నూతన సచివాలయం ప్రారంభించారు.అ లాగే నూతన ఎంఎల్‌సిలు కుడిపూడి సూర్యనారాయణ, బొమ్మి ఇజ్రాయెల్, ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి హరి, సర్పంచ్ ప్రసన్న ప్రవీణ్ తదితరులు మిగిలిన విభాగాలు, రూమ్స్ కూడా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి కట్టా సత్తిబాబు,స్వాతి, ఎంపిడిఓ ప్రసాద్, అధ్యక్షుడు బొంతు గోవింద శెట్టి, పిఎసిఎస్ అధ్యక్షుడు ఇళ్ళ గోపాలకష్ణ, రేలంగి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పిఠాపురం

నియోజకవర్గ పరిధిలోని గత వారం రోజులుగా జరుగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు గురువారంతో ముగింపు దశకు చేరుకున్నాయి. పిఠాపురం ఫైర్ స్టేషన్ అధికారి వేణు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం రవి, సామిల్లు యాజమాన్యం మురళి కృష్ణ హాజరైనారు.ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ అధికారి వేణు మాట్లాడుతూ స్థానికులకు, విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆ ప్రమాదాన్ని ఏ విధంగా నివారించాలో,ఆ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్నిమాపక వారోత్సవాల విశిష్టత గురించి తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలకు కరపత్రాలు పంచడం జరిగింది.

అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - గండేపల్లి

చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులంతా డాక్టర్ అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని ఎఇఒ కె.హెచ్ నాయక్ అన్నారు. గండేపల్లి గీతం పాఠశాల్లో డాక్టర్ అబ్దుల్ కలాం సైన్స్ ఎగ్జిబిషన్ ప్ర ఆయన ప్రారంభించారు. శ్రీ గీతం అధినేత విఎస్‌పి చౌదరి మాట్లాడుతూ ప్రతి ఏడాది సైన్స్ విజ్ఞాన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయడం పై ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ వి ఎస్ పి చౌదరి మాట్లాడుతూ తమ పాఠశాల ప్రారంభించి 25 ఏళ్ళ పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది ప్రత్యేకంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిం చమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మి, ఎఒ గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

శాంతిభద్రతల పర్యవేక్షణకు పోలీసు సిబ్బంది చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీధర్ అన్నారు. కె. గంగవరం మండల పోలీస్ స్టేషన్ ఆయన గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా వివిధ కేసులో సంబంధించి క్రైమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రామచంద్రపురం డిఎస్‌పి, సిఐ, స్థానిక ఎస్ఐ కె.చిరంజీవికి ఉన్నారు.**కపిలేశ్వరపురం** జిల్లా ఎస్పీ ఎన్.శ్రీధర్ అంగర పోలీస్ స్టేషన్ ను గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

వెదురుమూడిలో పూలే విగ్రహానికి క్షీరాభిషేకం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వెదురుమూడి గ్రామంలో గురువారం జ్యోతిరావ్ పూలే విగ్రహానికి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిల పోరాట ఫలితంగా విగ్రహం తొలగించిన చోటే మళ్లీ ప్రతిష్టించడం బిసిల ఐక్య పోరాటం పోరాటానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో రెడ్డి ప్రసాద్, శెట్టి బలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, పెద్దింటి నాగేశ్వరరావు, చుండ్రు మురళీకష్ణ ,బోనం నానిబాబు, స్థానిక నాయకులు ఇళ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదుపై అవగాహన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తంలో గురువారం అంగన్ వాడి, ఎఎన్ఎం, ఆశా, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ మహిళా పోలీసులకు ఆధార్ నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపిడిఒ కెఎస్.గౌరీ కుమారి మాట్లాడుతూ పుట్టిన తేదీ, ధృవ పత్రాలు, తల్లి ఆధార్ కార్డుతో పిల్లల్ని తీసుకుని ఆయా గ్రామాలలో సచివాల యాలకు వెళ్లి ఆధార్ నమోదు చేసుకునేటట్లు చూడాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- పెద్దాపురం

పెద్దాపురం మండలం కొండపల్లి పీడర్ పై మరమ్మత్తులు కారణంగా ఈనెల 21వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఎఇ జి ప్రసాద్ తెలిపారు. ఆనూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు సరఫరా కు అంతరయం ఏర్పడుతుందని, ఆయా ప్రాంతాల ప్రజలు దీనిని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

యానాం వార్తలు

మల్లాడికి తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - యానాం

మల్లాడి కృష్ణారావు

టిటిడి పాలకమండలి సభ్యుడు,పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. మల్లాడి కృష్ణారావు ఈ ఘటన నుండి సురక్షితంగా బయటపడ్డారు.మంగళవారం పుదుచ్చేరి నుండి చెన్నై ఎయిర్ పోర్టుకు వెళ్లే మార్గమధ్యలో దురైపక్కం సిగ్నల్ వద్ద ఆగి ఉన్న మల్లాడి కారును మద్యం సేవించి ఉన్న డ్రైవర్ ట్యాంకర్ తో వెనుక నుండి వచ్చి కారును ఢీకొట్టడంతో ఆ సమయంలో కారు ముందు భాగం ఎదురుగా ఉన్న లోడులారిలోకి దూసుకుపోయింది. వాహనం ముందు,వెనుక భాగాలు పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యాయి. కారులో ఉన్న మల్లాడితో సహ డ్రైవర్,సెక్యూరిటీ అధికారి సీటు బెల్టులు పెట్టుకోవడంతో ప్రమాదం జరిగిన వెంటనే ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో ముగ్గురు చిన్నచిన్న గాయాల మినహా ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డారు.ఈ ప్రమాడానికి సంబంధించి చెన్నై ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మద్యం సేవించి ఉన్న ట్యాంకర్ డ్రైవర్‌ను అదుపులో తీసుకున్నారు. అనంతరం మల్లాడి ఆసుపత్రికి వెళ్ళి ప్రథమ చికిత్స చేయించుకుని, వైద్య పరీక్షల అనంతరం స్వగహానికి చేరుకున్నారు. అనంతరం మల్లాడి కష్ణారావును ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్ మునిస్వామి పరామర్శించి ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నేను సురక్షితంగా ఉన్నాను : మల్లాడి కృష్ణారావు

ఈ రోడ్డు ప్రమాదం గురించి మల్లాడి కృష్ణారావు స్పందించారు. ప్రజల ఆశీర్వాదంతో బయటపడ్డానని ,ప్రమాదంలోఎలాంటి గాయాలు కాలేదని అన్నారు.ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలిగిందని ఆయన అన్నారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధైర్య పడవద్దని క్షేమంగా ఇంటికి చేరుకున్నానన్నారు.

ఎంఎల్ఎ అశోక్ దిగ్భ్రాంతి

చెన్నైలో జరిగిన మాజీమంత్రి మల్లాడి కృష్ణారావు కారు ప్రమాదంపై యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఓ ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మల్లాడి ప్రయాణిస్తున్న కారు ఆగి ఉన్న సమయంలో ట్యాంకర్ ఢీ కొట్టిన ప్రమాదంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన సురక్షితంగా బయట పడటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

చిన్నారికి ఇఫ్తార్ విందును అందిస్తున్న మల్లాడి శామ్యూల్

ముస్లిములకు శామ్యూల్ ఇఫ్తార్ విందు

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలకు గురువారం సాయంత్రం ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక అధ్యక్షుడు మల్లాడి సామ్యూల్ జామియా మసీదులో జరిగిన ప్రత్యేక పార్థనల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కార్యదర్శి సుధా బూషణం,విశ్రాంత సిఐ గూటం శివగణేష్ లు పాల్గొన్నారు. ప్రతి ఏడాది రంజాన్ నెలలో సోదరులకు విఫ్తార్ విందు ఇస్తూ ఉంటానని అదేవిధంగా ఈ ఏడాది కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈసందర్భంగా మసీదు నిర్వాహకులు, సంఘపెద్దలు యువకులు వీరిని ఘనంగా సత్కరించారు.

ఓపెన్ ఆడిటోరియం మెరుగు పర్చాలి

స్థానిక దరియాలతిప్ప గ్రామంలో ఉన్న ఓపెన్ ఆడిటోరియం మైదానాన్ని ఎస్‌పి స్పెషల్ కాంపోనెంట్ ఫండ్స్ ద్వారా మెరుగుపరచాలని దరియాలతిప్ప విలేజ్ హెడ్ మెన్స్ ఆర్గనైజేషన్ సభ్యులు కమిడి బాలయోగి, సబ్బతి శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు,గెడ్ల వెంకన్నలు డిమాండ్ చేసారు. మైదానంలో వాకింగ్ ట్రాక్,ఫ్లడ్ లైట్లు,గేట్లు, బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేయాలని పలు మార్లు ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించలేదని తెలిపారు.

సోషల్ ఆడిట్‌పై శిక్షణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా మండల విద్యాశాఖాధికారులకు నేటి నుంచి, సోషల్ ఆడిట్ పై ప్రభుత్వ యాజమాన్యంథొ కలిపి అందరు ప్రధానో పాధ్యాయులకు రాష్ట్ర స్థాయి శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్ లచే శిక్షణ ఇవ్వబడుతుందని సర్వ శిక్ష అభియాన్సూపర్డెంట్ నాగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అయా మండలాలకు సంబంధించి అన్ని పాఠశాలలకు షెడ్యూల్ మెయిల్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. శిక్షణ పొందిన ప్రధానో పాధ్యాయులు తమ తమ పాఠశాల ల్లో ఎస్.ఎమ్.సి కమిటీ సభ్యులకు కూడా వెనువెంటనే శిక్షణ ఇవ్వవలసి ఉంటాధని, ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయ ంగా పరిగణించాలన్నారు.

In The Court Of The 4th Additional Junior Civil Judge :: Kakinada
O.S.No. 843/2022
Between:
Seeram Suryanarayana ...*Plaintiff*
AND
Manukonda Sathireddy ...*Defendant*
TO:
Manukonda Sathireddy, S/o. Ramamurthy (Late), Aged 68 years, Business, Resident of D.No. 16-62, C/o. Ganeswara Tech Rice Mill, Near SBI, Main Road, Biccavolu (M)
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.12-05-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపు కొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వి.ఎన్.వి.వి.శ్రీరామమూర్తి
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98488 20708

ప్రకటన
మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
O.S. No. 98/2021
Between:
కేతా అనంత విజయ ...వాది
మరియు
దూలపల్లి బాబ్జి ...ప్రతివాది
ప్రతివాది :
దూలపల్లి బాబ్జి, తండ్రి: చిన్న అన్నవరం, వయస్సు 30 సం॥లు, వ్యాపారం, డో.నెం. 2-11, చిత్రాడ గ్రామం, పిఠాపురం మండలం.
పై నెంబరు దావా నందు ప్రతివాది అయిన మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీకు సమన్లు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 02-05-2023** తేదీ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాను మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట **ది. 02-05-2023వ సం॥రం తేదీని ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.
వాయిదా : 02-05-2023
మేరుగు రాజారావు, సి.హెచ్. రమణి
అడ్వకేట్స్, పిఠాపురం.
సెల్: 9440522671
పిఠాపురం.
ది.20-04-2023

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 73/2017, A.T.C. 26/1986
D.H.R's:
Smt. Karuturi Venkayamma etc.,
J.D.R's:
Sri Ponnada Pundarikakshudu etc.,
To:
11) Bikkina Nagabhushanam @ Karuturi Nagamani, W/o. Ramachandra Rao, Rajamahendravaram, E.G.Dt.,
12) Bikkina Suresh Babu, S/o. Veerraju, D.No. 4-79, Vadapalli, Kovvur Mandal, E.G.Dt.,
పై నెంబరులోని D.H.R's మీ వగైరాలపై పై నెంబరున పై కోర్టు నందు పై నెంబరు E.P. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వారి పేరున దస్తావేజు వ్రాయించి రిజిష్టరీ చేయించి యిప్పించవలసినదిగా దాఖలు చేసుకొని సదరు E.P. నందు మీకు కోర్టు ద్వారా మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు Substitute Service ద్వారా ఆర్డరు వేసినారు. కావున పై నెంబరులో మీ ఇరువురికి ఏవిధమైన ఆక్షేపణలు ఉన్న ఎడల మీరు **ది. 26-4-2023వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకొన వలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించడమగును.
కోడూరి సూర్య రాఘవులు
అడ్వకేట్, కొవ్వూరు